


చూశారా! చూశారా! చూశారా బుచ్చమ్మ వదినా! ఇవన్నీ ఈ పేపర్లన్నీ చూశారా? ఏం గనిపించింది? వాడ్డు యూ సీ? విడోస్ విడోస్ విడోస్. ఈ సీజను సీజనంతా అదే సబ్జెక్టు. బంపర్ క్రాప్! మైగాడ్! ఒక గిరీశానికే సిలపతీ అనుకున్నారు గదూ ఇన్నాళ్ళూ? సెజ్జబితే నమ్మేరూ? ఆ పోఫోస్ ఈ గిరీశంగారు ఏవో కల్లబొల్లి కబుర్లు చెబుతారే తప్ప, ఇవన్నీ నిజాలా యేమిటీ? ప్రచారం గాపోతే అనుకున్నారు. అంతేనా. ఇప్పుడైనా నమ్మండి ప్లీజ్ బిలీవ్ మీ. నా కల్లాకపటం తెలీవు. మా నాయ

నమ్మ ముప్పూటలా మొత్తుకునేదదేగదా. హాయ్యో నే నేం జేతునమ్మో ఈ గిరడికక్కల్లా కపటం బొత్తిగా తెలిస్చ చ్చాయిగా దేందారమ్మ. వీడెలా బతికి బట్టకడతాడమ్మా అవఁటాని.

మైడియర్ సిష్టర్లిల్లా! బిలీవ్ మీ. నాకే గనక మాయదారి కబుర్లు,కపటబ్బుద్ధులూ పట్టుపడుంటే ఈపాటికి మిమ్మల్నున్నపళంగా ఎగరేసుకుపోయి ఏ అయిఫిల్ టవర్ మీదనో కూర్చుని కులుకుతూ మిమ్మల్నానందపడుస్తూ ఉండేవాణ్ణి. ఏందారి మరి. మంచిగురించి మంచిగా చెబితే విన్నంటే, మాయజేసయినా దార్లో పెట్టవోయ్ అన్నారు పరబ్రహ్మ శాస్తుర్లువారు. నా కిన్నాళ్ళా తెలీక అజ్ఞానం కొద్దీ ముద్దుగా చెబుతూ వచ్చాను. పోన్లెండి. ఈపాటికైనా తెలిసిందిగద. లోకవంటే ఈ అగ్గురారవేఁ కాదనీ, ప్రపంచకపంతా మనకొంప పెరడవతలేదప్పా ఇవతల్లేదనీ, ఇప్పటికైనా తెలిసిందిగదా. ఒక్క మీ నాయనగారే తప్ప మిగతా యావన్మంది ప్రజలున్నూ కోడై కూస్తున్నారు విడో మారియేజస్ జరగాలోయ్ అని. లేకపోతే, ఇంత మంది ప్రౌఢ్యూసర్లు ఒఖ్ఖసారిగా ఈ యొక్క 'విడో' అను రెండక్షరాలమీద, ఈ సబ్జెక్టుమీద యిన్ని చిత్రాలు— అదిన్నీ లక్షలుగుమ్మరించి తీస్తారా!తీస్తారా మీరేచెప్పండి?

వీళ్ళంతా ప్లయిట్ ఆఫ్ ది విడోస్ అనగా మీ యొక్క స్థితి గురించి యెంత దుఃఖం కలగకపోతే ఇంతకలిసి కట్టుగా ముక్తకంఠంతో దుఃఖపడి మరీ పిక్చర్లు తీశారో

మీరే చెప్పండి. అక్కడితో ఆగారా. పిక్చర్లు తీసిన్నీ వాపోతున్నారింకా.

చక్కహో నేన్చెప్పినట్టువిని, మీరిద్దరండొదినా అన గానే సరేనని నాతో బయల్దేరి మెద్రాసెళిపోయొస్తే ఈ పాటికి మీా మీద నేర్రెండు పిక్చర్లు లాగిపారీదును గదా.

వదినా మీరు చరచర వంటింట్లోకెళిపొండి- కొంప మునిగింది. నాన్నగారొచ్చేస్తున్నారు...

ఆయ. చిన్నవాణ్ణయినా తమకు వెయ్యేళ్ళాయుష్షనక తప్పదు. మీమామాటే అనుకుంటున్నాం అమ్మాయీ నేనూను. మాటలో దయచేశారు. సాక్షాత్తు అగ్నిహోత్రులే శపురు. ఆయొక్క ముఖవర్చస్సలాటిదిగదా. విశేషమేవిటీ అంటే అట్టి పవిత్రత మీా బిడ్డలక్కూడా అబ్బడం. అమ్మాయి ఇప్పుడేవందో విన్నారూ? అయ్యా గిరీశంగారూ నలమహా రాజు కథలో దమయంతికి రెండో పెళ్ళి ఆవటాని నాటిం పేయించారుగదా-మరి అది అజ్ఞాతంలో వున్న భర్తను రప్పించుకుందుకే అయినప్పటికిన్నీ - అట్టి ఊహపోవడమే మహాపాపం గాదుటండీ. పరిహాసానికయినా అలా అనరాదు గదా అంటోంది. ఓహో అగ్నిహోత్రావధాన్లుగారింట పుట్టినపడుచువి నీగ్గాపోతే మరెవరికింత గొప్ప ఊహలు కలుగుతాయమ్మా అని ఇందాకట్నించొక్కలాగ ఉప్పొంగి పోతున్నాను. ఇదిగో మెద్రాసునించి డబ్బు రెడీ అని కబు ర్రాగానే ఈ విషయమ్మీదనే ఒక బైస్కోపు ఆరంభం చేస్తాను. తమరు తప్పక దైచేసి ఆశీర్వాదించాలి.

ఏమన్నారూ. ఇలాటి ఊహల్ని బస్త్రీలో వింటారూ అంటారా? ఛంపేశారు. ఇంకా నయం. తమవంటి పెద్దలు ఈ దేశంలో ఓ మూల వుండగా అలాటిపొగరు ఎలాసాగుతుందండి. ఆమధ్యనేవో వెకిలివేషాలు వేశారుగాని ఇపుడంతా మళ్ళీ దారి కొచ్చేశారెండి. ఇపుడు తీస్తున్న బైస్కోఫులన్నీ సాక్షాత్తు మీ నోట్లోంచి ఊడిపడ్డవే అంటే నమ్మండి. వెధవది ముఖప్రీతిమాటలు చేతనైచావ్వగాని ఈ పాటికి ఝగపొగిడి పారేశేవాణ్ణి మిమ్మల్ని.

రైటే రైటే. మళ్ళీ పెళ్ళిలాటి పిక్చరొచ్చినమాట రైటే. అప్పుడేదో కూశారు. విడోకి మళ్ళీ పెళ్ళి అవసరం అని. ఇప్పుడదేం లేదులెండి. చెంపలేసుకున్నారు. పవిత్రత గట్రా ఫాషనులో కొచ్చేశాయి. ఇపుడు పిక్చరులో విడోకి మొగుడు పోగానే హాయ్యో నాకూతురా యంతపనరిగిందే అంటారు ఒక నేపఝ్యాపాటపాడి. ఆ పైన పోయినవాడితో నువ్వూ పోకతప్పదు అనేంతవరకూ వచ్చేవారేమోగాని సహగమనమ్మీద సర్కారువాళ్ళ రూలోటి అహోరించింది చూడండి. అంచేత అంతమాట అన్లేకపోయినా, "ఏం చేస్తాం. ఎలాగో బతుకు వెళ్ళమార్చుకో" అని ఓదారుస్తూ పిక్చర్లు దీస్తున్నారన్నమాట. రెండోపెళ్ళంటే, మనం— అనగా జనం-మండిపడతామని వాళ్ళకెంత భయం అనుకున్నారూ. అంచేత అంతమాట ఛస్తే అన్రు. ప్రేమంటారా? దానికేం సోదరీ ప్రేమః వుండనే వుంది. అచ్చాలు-కాసేపు

అపోహాలల్లుకుందికి. యీ లోగా గడియారం ఆరు కొట్టే స్తూంది. ఎవరిళ్ళకి వారు పోవచ్చు.

చిత్తం-అంతేనండి. మీ మీాదొట్టు. అక్షరాలా ఇంతకన్నా ఏం చెప్పటంలేదు. ప్రేవలూ గీవలూ జాంతానై. సెకండు మారేజి సెంటిమెంటుకి ఎగినెస్టయిపోయాక ఆ మాటెత్తడాని కెవడికి దమ్ములుంటాయండీ! అనే చెబుతున్నాను. తవరిలా దేశంలో ఓ మారుమూల ముక్కు మూసుకు జపం చేసుకుంటున్నా తమ ప్రభావం అక్కడ చెన్నపట్నంలో కథలనిండా అలుముకుని వుంది.

ఉప్పూ కారం తింటూన్న మనుష్యులయినపుడు, వయసులో వున్న మొగాడూ ఆడదీ(విడోలనుకోండి) పవిత్రంగా తంటూ పడేడవడ మేవిటి నాశారవని ఒహ దుష్టుడు దూకుడుగా అనేశాడుగాని, వెంఠనే నలుగురూ వాడిగడ్డం కట్టేరు- అందుకేనోయ్ పెద్దలు విడోస్‌కి చప్పిడిపిండి తిండిగా నిర్ణయించారూ అని. పిండి గిట్టకపోతే ఇంగిలీషు వాళ్ళ బిస్కత్తులు తిని యీడవచ్చుగా అనిన్నీ అన్నారు. దెబ్బకి డంగై పోయూళ్ళేండా దుష్టుడు.

అయ్యా అదీ సంగతి. అంచేత మనం ఇంతకుముందనుకున్నట్టుగా, ఈ సబ్జెక్టుమీాద ఓ పిక్చరు లాగిపారేదాం. మీాకూ ఇందున ఒక శ్రద్ధా ప్రపత్తి ఉన్నాయి గాబట్టీ మీాయందు నాకున్న గురినిబట్టీ మిమ్మల్నిగూడా ఇందులో ఓ పావలా వాటా తీసుకోనిస్తాను. అంతకన్న ఎక్కువ ఇవ్వడానికి వీల్లేదండి. అవతల మూడులక్షలు రెడీ అయిపోయాయి. చాలెస్తురూ. ఈ పావలా వాటాకే, మీాకు

దాదాపు యాభై వేల కరుకులు ఫోసిట పడతాయి. ఐదుగు ర్గాడపిల్లల్నమ్ముకున్నా ఇంతరాదు. యానంటారు. చిత్తం అలాగే ఆలోచించండి సావధానంగా. చూశారూ ఈలాగా యీ యొక్క కథాగ్రంథా ముందర వుసాయిదా రాసు కుందిక్కాయితాలూ గ్రంథా కొనాలి మీరొండినున్న దాంట్లోంచి ఒక్క హస్తం ఇటు పారేస్తిరా పని ఆరం భిస్తాను. యేవిటో సెంటిమెంటొహటిడిసింది. ఓం ప్రథ మంగా శ్రీకారం చుట్టడానికయ్యే డబ్బు పవిత్రమైన మీ హస్తాల్లోంచి వస్తేనే రేపు లక్షలు కురుస్తాయని.

వ్యండర్ఫుల్. థాంక్యూ...

వాట్ మైడియర్ వెంకటేశం! నువ్వింతసేపూ ఆ భోషాణం వెనకే వున్నావా. ఏవిటి గురువుగారిమీదే స్పయింగు చేస్తున్నావా! డామిట్! గ్రాస్ యిన్గ్రాటిట్యూడు కాపోతే మరేవిటి చెప్పు. యేవిటీ నిన్న చౌదరీ గారికి చెప్పిన స్టోరీ అంతా మార్చేశానంటావా. అవును మరి మార్చకుండా. ఆ కథ ఫాదరిల్లాకి చెబితే చెమ్మా లెక్కదీసి తంతాడు పైగా టెన్ రూపీసు ఇచ్చేవాడా?.... నాన్సెన్స్. మనకి ఒపినియన్సేవిటోయ్. పీపుల్స ట్రెండ్ అని మనకి తోచిందాన్నిబట్టి పోతాం. బిజినెస్లో, ముఖ్యంగా ఫిలింబిజినెస్లో వున్నవాడు పొలిటీషియన్లా, పారిస్ పడతిలా, గ్లాసులో నీరులా వుండాలి. సమయాన్నిబట్టి స్ట్రాటజీ ఫిరాయించాలి. అభిప్రాయాలేవిటి నాన్సెన్స్. అవి చాలా డేంజరస్ సరుకులు. చూస్తూవుండగా అవే మూఢనమ్మకాలయూరుకుంటాయి.

వాట్! ఇందులో షేరా! వెంకటేశం! అయామ్ అషేమ్డ్ ఆఫ్ యు. దిస్ ఈజ్ గ్రాస్ క్రూయల్టీ. కాకంత శోషలిజపు కాలంలోను నువ్విలా వాదించకుండా 'కనీసం దబాయించకుండా' చేతిలో డబ్బు లాగేసుకొని వాటా తీసుకోవడం ఏం బావులేదు. చూస్తూ వుండు నా నెక్స్ట్ పిక్చరులో నీకు పద్ధెందివేల అడుగుల్లో ఒక విశోతో రొమాన్సు పెట్టించి, చివర్ని అంథా సిష్టర్లీ అఫెక్షన్ వచ్చి- అనగా సోదరీ ప్రేమయేనోయ్ చెవలాయ్ అని తేల్చి అవతల పారేస్తాను. ఏడుస్తూ హారైజన్‌లోకి పోతావు. అంతే.

